BHARATH SAMACHAR DIGITAL

10, నవంబర్ 2026, మంగళవారం భారత్ సమాచార్

కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర.. రాములమ్మ



భారత్ సమాచార్, యాదాద్రి భువనగిరి జిల్లా: వలిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన CPI జిల్లా సమితి సభ్యుడు ఎలగందుల అంజయ్య మాతృమూర్తి ఎలగందుల రాములమ్మ మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు కన్నుమూశారు. ఆమె మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని పలువురు పార్టీ నాయకులు తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం రాములమ్మ ఎంతో కృషి చేశారని నాయకులు కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ఉద్యమాల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత, ఉద్యమం కోసం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. ఆమె జీవితం, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ముఖ్యంగా యువత రాములమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం రాములమ్మ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో CPI మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం జిల్లా గౌరవ సలహాదారులు, CPI నాయకులు బొడిగే సుదర్శన్ గౌడ్, గ్రామ శాఖ కార్యదర్శులు పులిపలుపుల మల్లేశం, పోషణపోయిన బొందయ్య, మండల పార్టీ నాయకులు పోలేపాక యాదయ్య, AIYF సహాయ కార్యదర్శి గుండెగాని నాగరాజు, కొయ్యకుగుర రాములు, తాల్క యాదయ్య, ఆకుల శ్రీను, పులిపలుపుల కిష్టయ్య, ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar